కవిత్వం

# మనిషి లోపల

*No Man's land*



**వారాల ఆనంద్**

కవిత్వం

# మనిషి లోపల

## No Man's land

వారాల ఆనంద్

ప్రోజ్ పోయెట్రీ ఫోరమ్

వేములవాడ-కరీంనగర్-హైదరాబాద్

# MANISHI LOPALA

No Man's Land

Poems

By ***VARALA AANAND***

aanandvarala@gmail.com

ô **Poet**


| | | |
|---|---|---|
| First Edition | : | November - 2014 |
| **PUBLISHED BY** | **:** | **PROSE POETRY FORUM** |
| | : | Vemulawada-Karimnagar-Hyderabad, |
| Cover Painting | : | Annavaram Srinivas |
| Printed & DTP at | : | Rela Graphics, Karimnagar<br>Cell : 9247145373 |
| **FOR COPIES** | : | **V. INDIRA RANI**<br>H.No. 8-4-641, Hanuman Nagar<br>Karimnagar - 505 001.<br>Cell : 9440501281.<br>and<br>All leading Book Sellers |

**Rs : 60/-**

# లోపల.....


| | |
|---|---|
| లోపలా-బయటా | 17 |
| కాలం | 19 |
| ఇమ్యునో సప్రెస్సర్స్ | 21 |
| విజయ తీరం | 23 |
| నానిగాడు | 25 |
| నిష్టూరం | 28 |
| మనస్సు తేలిక పడింది | 30 |
| సహచరి | 31 |
| ఆపరేషన్ థియేటర్ | 33 |
| ఎట్లా... | 36 |
| నో మాన్స్ లాండ్ | 38 |
| విషాదం | 40 |
| ఒక్కోసారి | 42 |
| ప్రేమ స్నేహం | 44 |
| సమయమిదే... | 46 |
| ప్రేమ | 48 |
| ఇంకా మిగిలేవుంది | 49 |
| ఆత్మగల మనుషులు | 51 |
| బతుకు | 53 |
| ఎక్కడ | 53 |
| మిత్రమా | 54 |
| మలుపు | 55 |
| మాట్లాడటమే | 56 |
| మొదలయింది... | 58 |
| భావ లయ | 60 |
| దుఃఖం కేంద్రీకృతమయింది | 62 |
| నేను | 64 |
| శేషం | 65 |

| | |
|---|---|
| ఒంటరి తనం - ఏకాంతం | 66 |
| ఓటమి గెలుపు | 68 |
| మౌనం | 70 |
| ప్రకృతి - మనుషులు | 72 |
| సత్యం | 74 |
| ఎందుకైనా మంచిది | 76 |
| వెల్తురు ముక్కలు | 78 |
| బతికి పోదు | 80 |
| ప్రాణవాయువు | 81 |
| ఎప్పటికప్పుడు | 82 |
| కవలలు | 84 |
| కలలు | 86 |
| లంగరు | 87 |
| నిశ్శబ్దం | 89 |
| పెద్ద తేడాలేదు | 91 |
| చిరు ప్రేమలు | 93 |
| ధ్వని బంధాలు | 94 |
| కర్తవ్యం | 96 |
| రాత్రి | 98 |
| నీడ | 100 |
| అతను | 102 |
| తల్లివేరు | 104 |
| ఆమె | 106 |
| ఇల్లు | 108 |
| పులకరింత | 110 |
| కిష్టాపురం | 111 |
| రూం నెం. 213 | 114 |
| దాఖలా | 116 |
| నింగికి ఎగిరిన తార | 118 |
| వీడ్కోలు | 121 |

## లోపలా - బయటా

ఇప్పుడు ఎవరు మాత్రం
చేయగలిగింది ఏముంది

గది లోపల

మిరుమిట్లు గొలిపే కాంతిలో
ఆకులన్నీ పేర్చి విస్తరి కుట్టినట్టు
గ్లౌజులు తొడుక్కున్న చేతులు
చకచక కదిలి పోతున్నాయి
సైగలే అక్కడి భాష
నిశ్శబ్దానిదే రాజ్యాధికారం

గది బయట
ప్రశాంతమైన కొలనులో రాయి పడినట్టు
అలలు అలలుగా అక్కడొకరు ఇక్కడొకరు
చేతులు కట్టుకుని ఒకరు
జేబుల్లో చేతులు పెట్టుకుని ఒకరు

ఉబికి వస్తున్న కన్నీళ్ళు ఆగని వెక్కిళ్ళు
నిశ్శబ్ధాన్ని మంద్రంగా ఛేదిస్తున్నాయి.

ఇప్పుడు ఎవరు మాత్రం
చేయగలిగింది ఏముంది
అందరి మనసులో ఏకసూత్రత
మనవాడు బాగుండాలి
మనోడు గెలిచిరావాలి

యోధుడు వాడు గెలిచే తీరుతాడు
రెండు అడుగులు వెనక్కి పడ్డా
మూడు అడుగులు ముందుకు
దూకగల ధీశాలి
వేలఏళ్ళ సంస్కృతి నుంచి మానవ అనుభవ సారం నుంచి

సమస్త మానవ అభివ్యక్తి నుంచి ఎదిగిన వాడు
ఏకాంతంలోనూ సమూహంలోనూ
నిలదొక్కుకున్నవాడు
వాడి స్వప్నాల పరిధి విస్తారం కార్యశాల విశాలం
వాడి ప్రేమ అనంతం
నేలకూలిన
ఫినిక్స్ పక్షిలా తిరిగి ఎగుర గలిగినవాడు

వాడు నిజంగా మానవుడు
అవును కవి కూడా

# కాలం

గతం
పొరలు పొరలుగా
తెరలు తెరలుగా
పేర్చుకున్న
జ్ఞాపకాల అర

వర్తమానం
క్షణ క్షణం నడక
ఆశల కోసమూ
ఆశయాల కోసమూ
ప్రేమ కోసమూ
బతుక్కోసమూ

భవిష్యత్తు
రూపం దిద్దుకునే కలల
మంచు పల్లకి

గమ్యానికి దారి చూపే
దిక్సూచి

నడుస్తున్న కాలం
మనిషికి జీవధాతువు

# ఇమ్యూనో సప్రెస్సర్స్

శరీరంలో ప్రతిఘటించే గుణాన్ని
నియంత్రించేదేదో
రక్తనాళాల్లో సుళ్లు తిరుగుతోంది

వైరస్లూ బాక్టీరియాలతో సహా
దేన్నీ ప్రతిఘటించలేని
అతనిప్పుడు
ఆకర్ష మంత్రాన్ని పఠిస్తున్న
మౌనముని

ముక్కుకు ముసుగేసుకుని
సకులం ముకులం పెట్టుకుని
జైనతీర్థంకరుడిగా ఓ గదిలో అతను

పుస్తకమో ఐపాడో
లాప్‌టాపో సెల్‌ఫోనో తగిలించుకుని
తనను తాను తవ్వుకుంటూ

అర్థం చేసుకుంటూ
నిద్ర కాని దీర్ఘనిద్రలో వున్నాడు

లోపల గతం వర్తమానం
అనుభవం ఆనందం
సుఖమూ దుఖమూ
అన్నీ సుళ్లు తిరుగుతున్నాయి
ఏకాంతం బహుమతో శిక్షో
తెలుసుకునే యత్నంలో
ఆ మౌన రుషి

ఇన్నేళ్లూ ప్రేమతో చిరునవ్వుతో
అందరిని కలుపుకు పోయిన చలనశీలి

కాళ్లకు చక్రాలు, మనసుకు హద్దులు
మనిషికి గెట్లేవీ, లేకుండా గమనమే తెలిసిన గతిశీలి
నాలుగు గోడల మధ్య నర్తిస్తున్నాడు.

అయినా
ప్రతిఘటనా నియంత్రణ
శరీరానికే కాని ఆలోచనకు కాదు గదా

మనసులో ముంచిన ఆలోచనలకు
పదును పెడుతూ
తనని తాను ఆవిష్కరించుకుంటున్నాడు
ఎంతయినా మనసున్న మనిషి కదా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Manishi+Lopala**

* * *